# నాతో నా సంవాదం

'ఏమిటి విషయం?'

'ఏమీ లేదు. ఎందుకో చాలా చిరాకుగా ఉంది.'

'అంటే?'

'మహా యిబ్బందిగా ఉందంటున్నా.'

'ఏం వల్లాగ?'

'జీతం చాలటం లేదు.'

'ఎంతపాటిజీతం ముట్టుతుంది నీకు?'

'200 రూపాయిలు.'

'ఒరి పిడుగా, తల కొక్క రెండణాల రోజుజీతం కిట్టడం దుర్లభమైన యీ దేశంలో 200 రూపాయిల నెలజీతం సంపాయిస్తున్న నిన్ను తిండిదొంగ అనీ హోర్డర్ అనీ కేపిటలిస్ట్ అనీ శిక్షించవచ్చు'

'అలాటి ప్రమాదం సంభవిస్తుందంటే కిక్కురుమనను'

'పోనీలే. అసలు విషయం చెప్పు'

'అదే. జీతం చాలటం లేదంటున్నాను.'

'ఎందుచేత చాలటం లేదు?'

'మూడు నెలలుగా ఒక హింద్ సైకిలు కొనుక్కుందామంటే ఊపిరాడటం లేదు. కాలేజీకి నడిచేపోవలసివస్తోంది.'

'మరి మూడు వందల రూపాయిల రేడియో కొన్నావే'

'ఆ అప్పే యింకా తీరక కొట్టుకుంటున్నాను.'

'అంత అరువుపద్దుమీద ఈ బరువు నెత్తి నెత్తుకోకపోతే నేం?'

'అప్పటికి బుద్ధి మందగించి అలా చేశాను.'

'సరే దారి కొస్తున్నావు. ఎంత జీతం కావాలి.'

'ప్రస్తుతం చేతులోకి రెండువేల రూపాయిలు కావాలి. నెలజీతం 380 రూపాయి లుంటే చాలు.'

'సరే నువ్వు కోరిం దేమంత అబ్బురం కాదు. అయినా నువ్వు చేయగల పని ఏమిటి?'

'ఏ పనైనాసరే హంగులుంటే బాగా నే చేస్తాను.'

'యింటో బంగారం వెండి అమ్మేస్తే నాలుగు వేల రూపాయిలు పైగా వస్తుంది. మంచి లాభసాటిగా బిజినెస్ చెయ్యగలవా?'

'ఆ చేవ మనలో కనపడదు. అలా తెగిస్తే మొదటికే మోసం రావడం తప్పదు.'

'పోనీలే. ఒక గ్రామంలో ఉండే జనాభా అందర్నీ కూడగట్టుకుని ఒక గ్రామాభివృద్ధి ప్రణాళికని అమలులో పెట్టగలవా?'

శ్రీ సూరంపూడి భాస్కరరావు

'ఏ గ్రామంలోనైనా ప్రజలు కూడగట్టుకొస్తే కూడుకుంటారని నాకు నమ్మకం లేదు.'

'లేకపోతే రెండు సంవత్సరాలు కష్టపడి పరిశోధనలు సాగించి డాక్టరు బిరుదు సంపాదించగలవా?'

'రెండు సంవత్సరాలు పరిశోధనలు సాగిస్తాను గాని కష్టపడ దల్చుకోలేదు ఇప్పటికి నేపడ్డ కష్టంచాలు.'

'అయితే నీవుకోరిన జీతం నీకిస్తే పరిశోధనలు సాగిస్తావన్నమాట.'

'సాగిస్తాను'

'సాగించిన తరువాత డాక్టరు పట్టం పొందగల యోగ్యత కనబరుస్తావా?'

'దానికి నే నిప్పుడు మాటయివ్వను. నా పరిశోధనలు యాచుకుపోవచ్చును.'

'పోనీ యిప్పుడు నేనొక అయిదు వేల రూపాయిలు పెట్టుబడి పెడితే ఏం చేస్తావ్?'

'హాయిగా ఖర్చు పెట్టుకుంటాను. మళ్ళీ తీర్చడం యెలాగ?'

'కాఫీగింజల వర్తకం పెట్టుకున్నా, వీసెకి అర్థరూపాయి లాభం వస్తుంది.'

'అలాంటిదే మనకు చేతకానిపని.'


శ్రీ అంబాళ్

ఆఫీసరస్ నస్యము




1 తులము టిన్నులలో అన్నిచోట్ల దొరకును.

శ్రీ అంబాళ్ అండు కంపెనీ,

తపాలు పెట్టె నెం. 8. మదరాసు.

# నాతో నాసంవాదం

'పోనీ అయిదు వేల రూపాయిలతో ఏం చేస్తావు.'

'మా యింట్లో ఒక గది రీడింగ్ రూము గానూ, ఒకగది చదరంగపు క్లబ్బుగానూ మారుస్తాను.'

'మనిషిలో ఉన్న అసలురోగం బయట పడుతోంది. సరే యిప్పుడు నాదగ్గర అయిదు వేల రూపాయిలు లేవు. మరి ఏం చేయ దల్చుకున్నావు?'

'ఏమీ చేయదల్చుకోలేదు. కాని తప్ప కుండా ఏదో గాలిపాటున సిరికొట్టుకొస్తుం దని తలుపు తెరుచుకుని ఎదురు చూస్తు న్నాను.'

'బాగుంది. రేపటికి నీయిల్లు బంగారం అవుతుందిగాని అందాకా ఒక మేదరి తట్ట లోకి నీళ్ళు తోడుతూ ఉండు.' ★

# కాలక్షేపం

(6–వ పేజీ తరువాయి)

సంభవింపరు – అని ఆ ఇంగ్లీషువాక్యం యొక్క అర్థం. కాని ఆ వాక్యానికి యింకొక బాహ్యార్థం ఏమిటంటే "మిస్ ఫార్చ్యూన్స్"అనగా దురదృష్టాలు అనేవి ఒక్కొక్కటిగా విడివిడిగా సంభవింపవు అనిఅర్థం. చిక్కులన్నీ ఒక్కసారిగా వస్తా యని అర్థం. కాని "అదృష్టం"యొక్క సంతానమే "దురదృష్టం" అన్నట్లుగా ఇంగ్లీషులో పదవిభాగం చేశాడు. ఈ మహానదులు మనకు లభించడమే మన అదృష్టం. ఈ అదృష్టంలోనుంచి సంభ వించినవే మన దురదృష్టాలు – కరవు దరి ద్రము నిత్యాబ్దికములుగా ఉన్నాయి. యీ దురదృష్టాన్ని తొలగించే దూరదృష్టి కావాలి.

"దూరదృష్టి" దీర్ఘంగా లేనప్పుడే "దుర దృష్టం" సంఘటిస్తుందని ఒక సరసమధుర చతురవచన సుజనవరుడు అన్నాడు. "కృష్ణా-పెన్నారు" ప్రాజెక్టు, నందికొండ ప్రాజెక్టుకు నంబికొండయ లాగున ఎదురు వచ్చినదనే హేతువుచేత నందికొండకు కృష్ణాతీరవాసులందరూ "కృష్ణార్పణం" అనవలసినదేనా? భూమిన్ (భూమి యందు), వరులన్ (వరి ధాన్యములను) పెంచు భూమివరులు (భూస్వాములు) అందరూ ఈ విషయమై ఆలోచించాలి. కృష్ణానదీప్రాంత భూమివరుల పెంచు భూమివరులను ఉద్దేశించిచెప్పబడిన పద్యం ఇది. అందుకనే "కృష్ణభూవరా!" (కృష్ణా ప్రాంత భూస్వామీ!) అని పద్యం చివర సంబోధింపబడింది. కరవు, దరిద్ర మాబ్దిక ముగా (సంవత్సరవారీగా) సంభవించ కుండా సాధనోపాయం సాధించవలె నో కృష్ణభూవరా! అనే ప్రబోధం యీ పద్యంలో ఉంది. దానిని సాధించే శక్తి మనలో లేకపోయినట్లయితే,

> "కరవు దరిద్ర మాబ్దికముగా
> ఘటియించును కృష్ణభూవరా!

అనేమాట తథ్యం. ★

# బరోడా మహారాజాగారి బ్రహ్మాండపు వస్తాదు

పూర్వము బరోడా మహా రాజాగారైన శ్రీమంతు ఖండేరావు మహారాజ్ గైక్వారుగారు "రాంజా" అనే వస్తాదుకు చాలా శ్రద్ధగా తయారు పెట్టించి పోషించారు. ఈ విషయవివరములు 1927 సం॥లో "వ్యాయామ" అనే ఇంగ్లీషు పత్రికలో యీ క్రింది విధంగా ప్రకటింపబడెను. "రాంజా" వస్తాదు రోజు 1కి 2 పౌనుల వెన్న, వెండిరేకులు బంగారు రేకులు కప్పినటు వంటిది తినేవాడు. పాలకోవా మిఠాయీలు లడ్డూలు ఇంకా యితర విలువగల ఆహారం తినేవాడు. రోజు 1కి వేయి దండెములు బస్కీలు తీసే వాడు. ఎద్దులు మోట తోలే టటువంటి పెద్ద బక్కెటుతో రోజుకు 2 వేల బక్కెట్లు నీళ్లు తోడేవాడు. రోజూ 10 మైళ్ల దూరం పరుగెత్తేవాడు. ఇతడు కుస్తీలో సాటిలేని వస్తాదు.

ఇతని శరీరము యొక్క తూకము 800 పౌనులు ఉండేది.

బ్రహ్మాండమైన శరీరంగల వాడగుటచేత, నలుగురు కూర్చుండే ఏనుగ అంబారీలో ఇత డొక్కడేకూర్చుండేవాడు.

"రాంజాను" కుస్తీలో ఓడించగల వాడు ఎవ్వడూ లేకపోవుటచేత అతనికి గర్వం ఎక్కువైపోతున్నదనే కారణంచేత "బూటా" అనే మరొక వస్తాదుకు ఖండేరావు మహారాజ్ గైక్వారుగారు, తయారుపెట్టించడం ప్రారంభించారు. "రాంజా" అంతటి బ్రహ్మాండమైన శరీరము ఇతనికి ఏర్పడలేదు. కాని "బూటా" యొక్క కాళ్లుగాని చేతులు గాని ఇనుప ఖడ్డీలవలె ఉక్కు ముక్కలవలె తయారైనాయి. ఒకనాడు "బూటా" కున్ను "రాంజా" కున్ను కుస్తీ జరి గింది. అందులో "కళావరు జంగు" అనే పేచీతో "రాంజా"ను "బూటా" అవ లీలగా చిత్తుచేసి ఓడించాడు. కాని వీరిద్దరికీ యీ కుస్తీ జరిగిననాటివరకు ఖండేరావు మహారాజ్ గైక్వారుగారు జీవించలేదు. ఇప్పటి బరోడా రాజాగారి తాతగారు వీరు.